

ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పూసల సంఘం భవనానికి

ప్రొసీడింగ్ అందజేత

ఆమనగల్లు , అక్టోబర్ 23: ఆమనగల్లు పట్టణంలో నిర్మిస్తున్న పూసలి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ జంగయ్య ఆధ్వర్యంలో పూసల సంఘం నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీని పూసల సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా పూసల సంఘం నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహ, అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు సత్యం, మోహన్, నరేందర్, మహేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామానికి చెందిన గున్నభీమయ్య పెద్దకుమారుడు గున్నమల్లేశ్‌యాదవ్ సోమవారం మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గణేశ్, భీష్వ రామకృష్ణ ఉన్నారు.

- షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 23

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

తుర్కయాంజాల్, అక్టోబర్ 23 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ ఆదర్శనగర్ కాలనీలో రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కౌన్సిలర్ సంగీతా మోహన్‌గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

ఆమనగల్లు, అక్టోబర్ 23: ఆమనగల్లు పట్టణంలోని నవ చైతన్యకాలనీకి చెందిన నాగిళ్ల సౌజన్య ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా ఎంపికైంది. ఈ సందర్భంగా నవయూత్ ఆధ్వర్యంలో బుధవారం నాగిళ్ల సౌజన్యను నవయూత్ సభ్యులు, కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు జానయ్య, నవయూత్ సభ్యులు బాల్‌రాజ్, మల్లేష్, యాదయ్య, శ్రీశైలం, అశోక్, రాజు, కృష్ణ, బాల్‌రామ్, ఆనంద్, శేఖర్, శంకర్, మహేశ్, చిన్న, కిరణ్, మహేశ్, జంగయ్య, శ్రీను, మహేందర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

డ్రైవర్‌కు పదేండ్ల జైలు శిక్ష

షాద్‌నగర్, అక్టోబర్23: నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి రోడ్డు ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్‌కు పదేండ్ల జైలు శిక్షతో పాటు రూ. 23 వేల జరిమానాను విధిస్తూ ఎల్‌బీనగర్ అడిషినల్ కోర్టు న్యాయమూర్తి తీర్పును వెలువర్చినట్లు షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. 2021 ఏప్రిల్ 10న ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన కావలి శ్రీనివాస్ తన ఆటోలో బోడంపాటి గోవర్ధన్, సత్యమ్మ, చంద్రకళ అనే ప్రయాణికులను ఎక్కించుకొని షాద్‌నగర్ నుంచి నాగులపల్లి వైపు వెళ్తున్నాడు. ఆటో మలుపు వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. తీవ్రగాయాల పాలైన బోడంపాటి గోవర్ధన్ ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటనపై అప్పట్లో షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా ఆటోను నడుపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో భాగంగానే ఎల్‌బీనగర్ 9వ అడిషినల్ కోర్టు న్యాయమూర్తి ఆటో డ్రైవర్ కావలి శ్రీనివాసుకు పదేండ్ల జైలుశిక్ష, రూ.23వేల జరిమానాను విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు సీఐ తెలిపారు.

తప్పిపోయిన బాలుడు..

తల్లిదండ్రులకు అప్పగింత

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నితిన్ బుధవారం అదృశ్యమైనట్లు గుర్తించిన పాఠశాల అధ్యాపకులు తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు విద్యార్థి తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్‌కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్న తరుణంలో ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలుడి ఆచూకీ లభించిందని, ఈ మేరకు బాలుడు నితిన్ క్షేమంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

హోరాహోరీగా ఎస్‌ఎఫ్‌ఏ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ వేదికగా స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్‌ఎఫ్‌ఏ) పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. టోర్నీలో తొమ్మిదో రోజైన బుధవారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన బాలికల బ్యాడ్మింటన్ అండర్-11 డబుల్స్ పైనల్లో పూజ, సాయి జోడీ స్వర్ణం కైవసం చేసుకోగా, బాలుర అండర్-13లో ధీరజ్-దర్శీల్ జంట పసిడి దక్కించుకుంది. క్యారమ్స్ బాలికల అండర్-12 సింగిల్స్‌లో ఖాతూన్ స్వర్ణం సొంతం చేసుకోగా, బాలుర విభాగంలో శ్రీకార్తీ ఇక్ష్వాక్ విజేతగా నిలిచాడు. వాలీబాల్ అండర్-12 బాలికల ఫైనల్లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ టైటిల్ దక్కించుకుంది. గచ్చిబౌలి స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు బుధవారంతో ముగిశాయి.

పశువులకు టీకాలు తప్పకుండా వేయించాలి

మండల పశువైద్యాధికారి అహ్మద్

మొయినాబాద్‌లోని చిలుకూరులో పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న వైద్యాధికారి అహ్మద్

మొయినాబాద్, అక్టోబర్ 23 : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని మండల పశువైద్యాధికారి ఎండీ అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన పశువులు బలహీనంగా తయారు అవుతాయని చెప్పారు. పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. గ్రామంలో 196 పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కుమార్, భీంరావు, గోరేమియా, శ్రీనివాస్ ఉన్నారు.

నాగరకుంటలో..

షాబాద్ : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని నాగరకుంట, కేసారం, బొబ్బిలిగామ, సోలీపేట్ గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువులు అనారోగ్యానికి గురికాకముందే రైతులు అప్రమత్తంగా ఉండి వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నారని, పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది బలరాం, బాల్‌రాజ్, శ్రీకాంత్, సుధాకర్, శ్రీనివాస్, కృష్ణ, రాణి, రైతులు తదితరులున్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మేడిగడ్డ తండాలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో కుసుమ మాధురి

ఆమనగల్లు, అక్టోబర్ 23: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. బుధవారం మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో ఎంపీడీవో కుసుమ మాధురి పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీ ప్లాంట్, ఓహెచ్‌ఎస్‌ఆర్ వాటర్ ట్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును వారానికి మూడు సార్లు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయాలని, నర్సరీలో మొక్కలు సంరక్షించాలని గ్రామ కార్యదర్శి వెంకటయ్యకు సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పాండునాయక్‌తో కలిసి సందర్శించి పాఠశాల రికార్డులు తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. తదనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించాలని ఆమె సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వాగ్దేవి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, స్థానిక నాయకులు విజయ్‌రాథోడ్ ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సుజాత, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఆయిజయ్య, నాయకులు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

కడ్తాల్, అక్టోబర్ 23: పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో సుజాత అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైసిగండి మైసమ్మతల్లి ఆలయం ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. అంతకుముందు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఆయిజయ్య, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, ఎఫ్ఏ శ్రీనూనాయక్, నాయకులు హీరాసింగ్, తులసీరాం నాయక్, నరేశ్, సీతారాం, సుధీర్, చిన్నా, విజయ్, నెహ్రూ, చందు, శివ పాల్గొన్నారు.

గోవర్ధన్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి మండల అధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 23 : శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రొద్దటూరు గ్రామానికి చెందిన గండిచర్ల గోవర్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆమె నివాసంలో గోవర్ధన్‌రెడ్డికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, లింగం ముదిరాజ్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

అధికారులతో అంగన్‌వాడీ టీచర్లు

యాచారం, అక్టోబర్23 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ బుధవారం ముగిసింది. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ సురేశ్‌కుమార్ మానవ అక్రమ రవాణాకు సంబంధించి అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణనిచ్చారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించేందుకు కృషి చేస్తామని అధికారులతో కలిసి అంగన్‌వాడీ వర్కర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పీసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో తులసి మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆధునిక కాలంలోనూ ఆడపిల్లల విక్రయాలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ మితాశిరాజ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎముకల వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

సంగెం గ్రామంలో బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

షాద్‌నగర్, అక్టోబర్23: ఆరోగ్య రక్షణలో భాగంగా అన్ని వర్గాల ప్రజలు ఎముకల వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని జిమ్స్ హోమియోపతి కళాశాల వైద్య బృందం సభ్యులు తెలిపారు. బుధవారం కేశంపేట మండలం సంగెం గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులు ఎముకల వ్యాధులు, కీళ్ల నొప్పులపై అవగాహన కల్పించారు. చిన్నారులకు ఎముకల సమస్య ఉంటే చిన్న వయస్సులోనే నివారించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు వివరించారు. జన్యుపరమైన రుగ్మతలతో బాధపడే వారు సమాజంలో నిర్లక్ష్యం చేస్తారని పేర్కొన్నారు. వైద్యులు రమ్య ఎముకల వ్యాధులపై సంపూర్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, అంగన్‌వాడీ టీచర్లు శశికల, శివలీల, ఏఎన్ఎం వీణ, వైద్య బృందం సభ్యులు సమీరా, లహరి, రుఖియా, అభినయ, మహిళలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

చండీయాగానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గంగాపురం పీఠాధిపతి పరమాత్మానందగిరిస్వామి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, అక్టోబర్ 23: ఆధ్యాత్మిక, దైవ కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రంలో గంగాపురం పీఠాధిపతి పరమాత్మానందగిరిస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా గంగాపురం ఆశ్రమంలో నవంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించే రుద్రసహిత శత చండీయాగం నిర్వహణపై వెంకటేశ్‌గుప్తా అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలన్నారు. అనంతరం చండీయాగానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటచరణ్ గురుస్వామి, నాయకులు రాములు గుప్తా, అంజయ్య, రాము, నవమోహన్, వీరేంద్ర, మల్లప్ప, సాయిరెడ్డి, చెన్నయ్య, పద్మాకర్‌రెడ్డి, హరి, మల్లేశ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాలో జిల్లాస్థాయి

కబడ్డీ పోటీలు

కడ్తాల్, అక్టోబర్ 23: మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్ మైదానంలో గురువారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రీడల జోనల్ కార్యదర్శి భీముడునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో జిల్లాలోని 27 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో విద్యార్థులకు కబడ్డీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు వసతులను కల్పిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

ప్రదీప్‌కుమార్

షాద్‌నగర్, అక్టోబర్23: బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన మానవపాటి ప్రదీప్‌కుమార్ నియమితులయ్యారు. బీసీల సంక్షేమం, చైతన్యం, ఐక్యతకు తమవంతుగా కృషిచేస్తానని ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ బుధవారం పేర్కొన్నారు. బీసీ హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ప్రదీప్‌కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడంపై స్థానిక బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సభ్యత్వ నమోదు పెంచాలి

చేవెళ్లటౌన్, అక్టోబర్ 23: చేవెళ్ల డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సంఖ్యను పెంచాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దేవరపాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వైభవ్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్, అక్టోబర్ 23: మండల పరిధిలోని గాన్గుమార్ల తండాకు చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ బుధవారం స్థానిక నాయకులతో కలిసి చందు మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పాండునాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండు, నాయకులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం

విఠలయ్య (ఫైల్)

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 23 : వృద్ధుడు అదృశ్యమైన ఘటన మోకిలా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొంకల్ గ్రామానికి చెందిన ఒగ్గు విఠలయ్య (70) ఈనెల 22వ తేదీ రాత్రి 8 గంటల తర్వాత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయాడని తెలిపారు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుమారుడు ఒగ్గు గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మూసీ బాధితులకు అండగా ఉంటాం

బండ్లగూడ, అక్టోబర్ 23 : మూసీ బాధితులకు అండగా ఉంటామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని గంధంగూడలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మూసీ బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం సుందరీకరణ పేరుతో ప్రకృతిని నాశనం చేసే దిశగా సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులకు అండగా ఉండేందుకు నిర్వహించనున్న ధర్నాలో అందరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు భీమార్జున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వై.శ్రీధర్, మోండ్ర కొమురయ్య, వేణుగోపాల్‌రెడ్డి, గోకుల్ మహేశ్‌యాదవ్, పి.మల్లేశ్‌యాదవ్, పి.మల్లారెడ్డి, బండా నరేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 23: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్/సీనియర్ డిప్లొమా ఇన్ ఫ్రెంచ్/జర్మన్ పరీక్షలను వచ్చే నెల 5వ తేదీ నుంచి, బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మేకప్ పరీక్షలను 6వ తేదీ నుంచి, బీసీఏ ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నిబంధనలు పాటించాలి

బండ్లగూడ : వాహనదారులు ట్రా ఫిక్ నిబంధనలు పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ సూచించారు. బుధవారం ఉప్పర్‌పల్లి పిల్లర్ నం.158 వద్ద సర్వీస్ రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన లారీ యజమానులకు ఆయన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్‌గౌడ్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఏసీపీ మాట్లాడుతూ.. లారీలను ఎక్కడ పడితే అక్కడ నిలిపి వాహనదారులకు ఇ బ్బందులు కల్గించవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాని వారికి చలాన్లను విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని వారికి తెలిపారు. ఇతరులకు సమస్యగా మారకుండా చూడవలసిన బాధ్యత వాహనదారులు, యజమానులదే అన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 23 : శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 25వ తేదీన మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీడీఎంఏ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పీఆర్సీలో కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న వేతనాలు అమలు చేయాలని, కార్మికుల ఇతర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో శంకర్‌పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు రమేశ్, కోశాధికారి రాములు, శాంతయ్య శ్రావణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ దృష్టి సారించాలి

క్రీడలను ప్రారంభిస్తున్న వెనుకబడిన తరగతుల సంస్థ జాయింట్ సెక్రటరీ ముద్దిలేటి తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 23 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని మహాత్మాజ్యోతిబాయిపూలే వెనుకబడిన తరగతుల సంస్థ జాయింట్ సెక్రటరీ ముద్దిలేటి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ సమీపంలో కొనసాగుతున్న ఖైరతాబాద్, చంద్రాయణగుట్ట వెనుకబడిన తరగతుల బాలికల విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి హైదరాబాద్ జిల్లాస్థాయి క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముద్దిలేటితో పాటు ఏజీవో లక్ష్మణ్, జిల్లా బీసీ కార్యదర్శి ఆశన్న క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ క్రీడలు ఈనెల 25వరకు కొనసాగనున్నాయి. అలాగే, అండర్ 19 క్రీడలు ఈనెల 27నుంచి 29వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు.

సైబర్‌నేరగాళ్ల ఖాతా నుంచి బాధితుడి ఖాతాలోకి సొమ్ము

సిటీబ్యూరో, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లు దోచుకున్న సొమ్ములో నుంచి రూ.53 లక్షలు బాధితుడికి సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు తిరిగి ఇప్పించారని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. సైబర్‌నేరగాళ్లు 84 ఏండ్ల వృ